రిపోర్టర్లు కావలెను
తొలి సమయం
తెలుగులో రాయగల సమర్ధత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 273 గురువారం16-10-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-

## రేవంత్ పర్యటనలో కనిపించని కొండా సురేఖ

### -దొంతి మాధవ రెడ్డి తల్లికి నివాళులు అర్పించిన సీఎం



హనుమకొండలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి కాంతమ్మ ఇటీవల మరణించిన కారణంగా పిజిఆర్ గార్డెన్ లో నిర్వహించిన స్మారక కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. అయితే ఈ కార్యక్రమానికి జిల్లాలోని ముఖ్య నాయకులు అందరూ హాజరు కాగా, కొండా సురేఖ మాత్రం ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. ఇప్పటికే తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ వ్యవహార శైలి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆసక్తికర చర్చకు కారణంగా మారింది. నిన్న కొండా సురేఖ ప్రైవేట్ ఓఎస్డి సుమంత్ ను పదవి నుండి తొలగించిన

మిగతా 2లో

## జూబ్లీహిల్స్ ప్రచారానికి కేసీఆర్



### -నేరుగా రంగంలోకి గులాబీ బాస్.?

హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్నా కొద్దీ రాష్ట్రంలో రాజకీయం వేడెక్కుతోంది. ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, గెలుపు కోసం సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. మరో ప్రధాన పార్టీ బీజేపీ కూడా అభ్యర్థిని ప్రకటించి తామేం తక్కువకాదంటోంది. అయితేఅందరికంటే ముందుగా అభ్యర్థిని ప్రకటించిన బీఆర్ఎస్ ప్రచారంలో దూసుకెళ్తోంది. ఎలాగైనా సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవాలని ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. ఈ నేపథ్యంలో ఓ ఆసక్తికరమైన వార్త రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొననున్నట్లు రాజకీయ వర్గాల్లో టాక్ నడుస్తోంది. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతోఉప ఎన్నికలు

మిగతా 2లో

## కల్వకుంట్ల కవిత

# జాగృతి జనం బాట

- పోస్టర్ ఆవిష్కరించిన కవిత
-పోస్టర్‌పై తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ ఫొటోలు
-సామాజిక తెలంగాణ అన్నందుకు తన మీద కుట్రలు చేశారన్న కవిత
-నాపై కుట్ర చేసి బీఆర్ఎస్ నుంచి బయటకు గెంటేశారు
-అందుకే కేసీఆర్ ఫొటోను ఉపయోగించడం లేదన్న కవిత






హైదరాబాద్ తెలంగాణ రాజకీయాల్లో కవిత ఎపిసోడ్ రోజురోజుకూ తీవ్ర ఆసక్తికరంగా మారుతోంది. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ నుంచి బయటికి వచ్చిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తన భవిష్యత్ కార్యాచరణపై దృష్టిసారించారు. ఈ క్రమంలోనే తెలంగాణ జాగృతి కార్యాలయంలో జాగృతి జనం బాట యాత్రకు సంబంధించిన పోస్టర్‌ను తాజాగా విడుదల చేశారు. త్వరలోనే తాను చేపట్టనున్న ప్రజాయాత్రకు సంబంధించిన పలు వివరాలను ఆమె పంచుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, తన భవిష్యత్ ప్రణాళికలపై కీలక వ్యాఖ్యలు చేశారు. అదే సమయంలో తన తండ్రి, మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఉద్దేశించి కూడా సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ గురించి మాట్లాడిన కవిత ఒక పార్టీకి కేసీఆర్ అధ్యక్షుడు అని ఆ పార్టీ నుంచి తనను సస్పెండ్ చేశారని అందుకే ఆయన ఫోటో పెట్టుకుని యాత్ర చేయడం నైతికంగా సరైంది కాదని పేర్కొన్నారు. అందుకే కేసీఆర్ ఫోటో కాకుండా తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ ఫోటోలతో ఈ జాగృతి జనం బాట యాత్ర కొనసాగుతుందని ఆమె స్పష్టం చేశారు. కేసీఆర్ తన తండ్రి అని, ఆయన కడుపున పుట్టడం తన అదృష్టమని

మిగతా 2లో



## స్టాలిన్ సర్కార్ సంచలన నిర్ణయం

### -సినిమాలు, పాటలు, హెూర్డింగ్స్ పై నిషేధం

చెన్నై త్రిభాషా సూత్రం అమలు విషయంలో కేంద్ర ప్రభుత్వం, తమిళనాడు ప్రభుత్వం మధ్య నెలకొన్న విభేదాలు మరింత తీవ్రం అవుతున్నాయి. ఈ వివాదాల నేపథ్యంలోనే.. విద్యా విధానంలో మార్పులు చేసిన ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే ప్రభుత్వం తాజాగా రాష్ట్రంలో హిందీ భాషకు వ్యతిరేకంగా ఒక కీలకమైన నిర్ణయం తీసుకునేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా రాష్ట్రంలో హిందీ భాషను నిషేధించే లక్ష్యంతో తమిళనాడు అసెంబ్లీలో ఒక బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ ప్రతిపాదిత చట్టం రూపకల్పన, న్యాయపరమైన అంశాలపై చర్చించడానికి గాను మంగళవారం రోజు రాత్రి న్యాయ నిపుణులు, ప్రభుత్వ ఉన్నతాధికారుల మధ్య అత్యవసర సమావేశం జరిగినట్లు సమాచారం. జాతీయ మీడియాలో వచ్చిన కథనాల ప్రకారం ఈ బిల్లు రాష్ట్రం మొత్తం హిందీ హెూర్డింగులు, సినిమాలు పాటలపై నిషేధం విధించబోతున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ బిల్లును భారత రాజ్యాంగ నిబంధనలకు లోబడే రూపొందించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలియజేస్తున్నాయి. మరోవైపు తమిళనాడుపై హిందీ భాషను బలవంతంగా రుద్దడానికి బీజేపీ తీవ్రంగా ప్రయత్నిస్తోందని డీఎంకేతో సహా అనేక రాజకీయ పార్టీలు గత కొంతకాలంగా ఆరోపణలు చేస్తున్నాయి. దీనిని అడ్డుకోవడంలో భాగంగానే డీఎంకే ప్రభుత్వం చట్టపరమైన చర్యలకు సిద్ధం అవుతోంది.

**ఇటీవలే కీలక తీర్మానాన్ని ఆమోదించిన శాసనసభ**

హిందీ భాషను బలవంతంగా రుద్దడానికి

మిగతా 2లో



## శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం

### -దేశంలోనే ఏకైక మంత్రిగా

హైదరాబాద్ తెలంగాణ ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం దక్కింది. అంతర్జాతీయ వేదికపై ఆయన కీలక ప్రసంగం చేయనున్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో భాగంగా ఈ నెల 21 నుంచి 24 వరకు ఆస్ట్రేలియాలోని మెల్ బోర్న్ లో జరిగే 'ఆస్ బయోటెక్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ 2025' అంతర్జాతీయ సదస్సులో ఆయన ప్రసంగించనున్నారు. లైఫ్ సైన్సెస్ రంగంపై

మిగతా 2లో

## నవంబర్ నుంచి క్షేత్రస్థాయిలో పర్యటిస్తా



-ప్రజలు మెచ్చేలా సుపరిపాలన అందిస్తున్నామన్న చంద్రబాబు
-పాలనలో సుస్థిర విధానాలను అమలు చేస్తామని వెల్లడి
-ఆర్టీజీఎస్, ప్రభుత్వ సేవల్లో సంతృప్త స్థాయిపై సమీక్షలో సీఎం

2



2

## త్వరలో వందే భారత్ 4.0

### -రైల్వే మంత్రి కీలక ప్రకటన

## అన్ని రంగాల్లో ఏపీ నెంబర్ వన్‌గా ఉండాలనేదే లక్ష్యం

-మంగళగిరిలో నారా లోకేశ్



2లో

## నామినేషన్ వేసిన మాగంటి సునీత

### -వెంట కేటీఆర్, ముఖ్యనేతలు



2లో

## జూబ్లీహిల్స్ బరిలో దీపక్ రెడ్డి

### ప్రకటన విడుదల చేసిన బీజేపీ



2

దిన పత్రిక
తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!



# కల్వకుంట్ల కవిత జాగృతి జనం బాట

పేర్కొన్నారు. అదే సమయంలో కేసీఆర్ ఫోటోను యాత్రలో ఉంచడం తన నైతిక విలువలకు విరుద్ధమని స్పష్టం చేశారు. ఈనెల 25వ తేదీన ప్రారంభం కానున్న ఈ యాత్ర ఫిబ్రవరి 13వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. మరోవైపు గతంలో ఏర్పాటు చేసిన తెలంగాణ జాగృతిపై స్పందించిన కవిత జాగృతి ఏర్పాటు చేసినప్పుడు కేసీఆర్ ఆలోచనలు లేకుండానే ప్రారంభించామని తెల్చి చెప్పారు. తాను బీఆర్ఎస్‌లో చేరినపుడు మాత్రమే కేసీఆర్ ఫోటోను ఉంచానని తెలిపారు. భౌగోళిక తెలంగాణను సాధించాం కానీ ఇంకా సామాజిక తెలంగాణ సాధించలేదని తాను చెప్పానని ఆ మాటల కారణంగానే తనను పార్టీ నుంచి వెళ్లగొట్టారని కవిత ఆరోపించారు. సామాజిక తెలంగాణ కోసం తాను అప్పుడు పోరాడానని ఇప్పుడు కూడా పోరాడతానని స్పష్టం చేశారు. ప్రజలే తన గురువులని అందుకే ప్రజల దగ్గరికి వెళ్లాలని తాను నిర్ణయం తీసుకున్నట్లు కవిత వివరించారు. హైదరాబాద్‌లో కూర్చొని జిల్లాల్లో నెలకొన్న సమస్యల గురించి మాట్లాడటం సరైంది కాదని అందుకే ప్రతీ జిల్లాలో జాగృతి జనం బాట పేరుతో 2 రోజులపాటు యాత్ర చేస్తానని తెలిపారు. నాలుగు నెలలపాటు ఈ జాగృతి జనం బాట యాత్ర కొనసాగుతుందని కవిత వివరించారు. యాత్రలో అందరి సలహాలు, సూచనలు తీసుకుంటామని గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ప్రజలు చాలా తెలివైన వాళ్లని వారికి అన్నీ తెలుసని పేర్కొన్నారు. తెలంగాణ యువత, మహిళలను మరింత చైతన్యవంతులను చేస్తామని వెల్లడించారు. మరోవైపు ప్రస్తుతం తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై రాష్ట్రంలోని ఏ వర్గం కూడా సానుకూలంగా లేదని విమర్శలు చేశారు. ప్రజల సమస్యలు పక్కనపెట్టి ప్రతిపక్షాలను వేధించే పనిలోనే ప్రభుత్వం పూర్తిగా నిమగ్నమై ఉందని కవిత ఆరోపించారు. దీంతో ఇప్పుడు తెలంగాణలో అనిశ్చితి వాతావరణం నెలకొందని మండిపడ్డారు.

# అన్ని రంగాల్లో ఏపీ నెంబర్ వన్‌గా ఉండాలనేదే లక్ష్యం

అమరావతి ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో నెంబర్ వన్‌గా ఉండాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, దేశంలోనే మంగళగిరిని అభివృద్ధి పథాన నిలుపుతామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మంగళగిరి బైపాస్ ఆత్మకూరులో లక్ష్మీ గ్రూప్ ఆధ్వర్యంలో శ్రీ ధనలక్ష్మి ఆటో ఏజెన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ నూతనంగా ఏర్పాటుచేసిన టాటా హిటాచీ డీలర్ షిప్ షోరూం, మెషిన్ కేర్ ఫెసిలిటీని రిబ్బన్ కట్ చేసి మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ "ఇక్కడకు వస్తుంటే రోడ్డుపైన ఒక ఎక్స్‌కవేటర్ పెట్టారు. అది చూసినప్పుడు నాకు 2019-24 మధ్య రోజులు గుర్తుకు వచ్చాయి. గత ప్రభుత్వంలో శుక్ర, శనివారాలు వస్తే ఈ బుల్డోజర్‌ను ఎవరో ఒకరి ఇంటికి పంపేవారు. ఎవరో ఒకరిని ఇబ్బంది పెట్టాలని గత ప్రభుత్వం ప్రయత్నించింది. ప్రజా ప్రభుత్వంలో మాత్రం ఎక్స్‌కవేటర్స్‌ను అభివృద్ధి కోసం, అమరావతి పనులు, రోడ్లు అభివృద్ధి చేసేందుకు ఉపయోగిస్తోంది. మంగళగిరి అమరావతికి ముఖద్వారం. అమరావతిలో పనులు చేసేవారు మంగళగిరిలోనే ఉండాలి. సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఎకోసిస్టమ్ మంగళగిరిలోనే ఇప్పుడు సిద్ధంగా ఉంది. 2019 ఎన్నికల్లో 21 రోజుల ముందు మంగళగిరికి వచ్చాను. మీ సమస్యలను నేను అర్థం చేసుకోలేకపోయాను. నేనేంటో మీకు తెలియదు. 5300 ఓట్ల తేడాతో ఓడిపోయాను. ఐదేళ్లపాటు మీకు అందుబాటులో ఉండి మీ సమస్యలు తెలుసుకున్నాను. ప్రభుత్వం కంటే మెరుగైన సేవా కార్యక్రమాలను ఆనాడు నేను చేశాను" అని లోకేశ్ అన్నారు.

**మంగళగిరిలో యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు**

2024 ఎన్నికల్లో మంగళగిరిలో పోటీ చేయవద్దని తనను చాలామంది కోరారని, అయినా ఇక్కడి నుంచే పోటీచేసి గెలుస్తానని చెప్పానని లోకేశ్ గుర్తు చేసుకున్నారు. 53 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఆనాడు కోరానని, తనను ఏకంగా 91 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించి శాసనసభకు పంపించారని అన్నారు. ఈ రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, సహచర మంత్రులు, ఇలా ఎవరైనా మంగళగిరి కోసం పని అంటే కాదని చెప్పేవారు లేరని అన్నారు. ఇంటి పట్టాలు, వంద పడకల ఆసుపత్రి, స్మశానాల అభివృద్ధి, కమ్యూనిటీ భవనాలు, భూగర్భ డ్రైనేజీ, తాగునీరు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. మంగళగిరిలో యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు. బుల్డోజర్‌ను మంచి కార్యక్రమాలకు వినియోగిస్తున్నామని అన్నారు. జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్‌ను మంగళగిరిలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఎంత పని ఒత్తిడి ఉన్నా ముందు మంగళగిరికే ప్రాధాన్యత ఇస్తానని, గూగుల్ ఎంత ముఖ్యమో ఈ డీలర్ షిప్ కూడా తనకు అంతే ముఖ్యమని అన్నారు.

**గూగుల్‌తో పాటు డీలర్‌షిప్‌లు కూడా ముఖ్యమే**

"డీలర్‌షిప్ వల్ల ఎంతోమందికి ఉద్యోగాలు కల్పిస్తున్నారు. ప్రతి ఉద్యోగం ఎంతో ముఖ్యం. గూగుల్ లాంటి సంస్థ వస్తే సరిపోదు. వారు భవన నిర్మాణాలు చేయాలంటే ఎకో సిస్టమ్ కావాలి. ఇదే ఎక్స్‌కవేటర్, బుల్డోజర్ కూడా అవసరం. దానికి సర్వీస్ సెంటర్ కావాలి. చంద్రబాబుని చూసే నేను ఇది నేర్చుకున్నాను. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చాం. డీలర్‌షిప్‌ల వల్ల కూడా ఉద్యోగాల కల్పన జరుగుతుంది. మొత్తం ఎకోసిస్టమ్ వస్తే మేం ఇవన్నీ సాధించగలగుతాం. ఇతర డీలర్‌షిప్‌లను కూడా మంగళగిరి ఏర్పాటు చేస్తే మా యువతకు ఉద్యోగాలు వస్తాయని కంభంపాటి గారిని కోరుతున్నాను. లక్ష్మీ గ్రూప్‌ను చూస్తూ పెరిగాను. ఎంతో నిబద్ధత గల సంస్థ. టీడీపీ ఎంతోమంది ఎదుగుదలకు తోడ్పడింది. కంభంపాటి గారు దాదాపు 6 వేల మందికి ఉద్యోగాలు కల్పించారు. సంస్థ మరింత వృద్ధిలోకి రావాలని కోరుకుంటున్నాను" అని లోకేశ్ అన్నారు.

**దేశంలోనే మంగళగిరిని నెం.1గా అభివృద్ధి చేస్తాం**

మంగళగిరి ప్రజలకు అందుబాటులో ఉంటానని, దేశంలోనే మంగళగిరి నియోజకవర్గాన్ని నెంబర్ వన్‌గా అభివృద్ధి చేస్తామని లోకేశ్ అన్నారు. వచ్చే నెలలో భూగర్భ డ్రైనేజీ పనులు కూడా ప్రారంభిస్తామని అన్నారు. టాటా హిటాచీ ఎండీ సందీప్ సింగ్ మద్దతు ఏపీకి ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. కంపెనీలు ఏపీకి రావడం వెనుక అనేక మంది కృషి ఉందని, అన్ని రంగాల్లో ఏపీ నెం.1 ఉండాలనేదే మా లక్ష్యమని లోకేశ్ చెప్పారు. అనంతరం ఎక్స్‌కవేటర్లను కొనుగోలు చేసిన పలువురు కస్టమర్లకు మంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా తాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ గ్రూప్ ఫౌండర్ అండ్ ఛైర్మన్ కంభంపాటి రామ్మోహన్ రావు, టాటా హిటాచీ ఎండీ సందీప్ సింగ్, లక్ష్మీ గ్రూప్ ఎండీ కె. జయరాం, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి. భరత్ భూషణ్, ఆపరేషనల్ డైరెక్టర్ కె. వెంకట శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో వందే భారత్ 4.0

### -రైల్వే మంత్రి కీలక ప్రకటన

న్యూఢిల్లీ పాత రైల్వే పెట్టెలు, ఇంజన్ల స్థానంలో భారతీయ రైల్వే ప్రవేశపెట్టిన వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైళ్లకు ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎంతో ఆదరణ లభిస్తోంది. దీంతో మరిన్ని కొత్త మార్గాల్లో ఈ స్పెషల్ రైళ్లు ప్రవేశపెట్టడంతో పాటు స్లీపర్ రైళ్లను కూడా అందుబాటులోకి తెస్తున్నారు. ఇదే క్రమంలో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ మరో సంచలన ప్రకటన చేశారు. త్వరలో వందే భారత్ 4.0ను అభివృద్ధి చేయబోతున్నట్లు ఆయన ప్రకటించారు. దేశీయ మరియు ఎగుమతి రైలు పెట్టెల డిమాండ్‌ను తీర్చడం లక్ష్యంగా వందే భారత్ 4.0 అభివృద్ధితో భారతదేశం రైల్వే ఆధునీకరణలో ఒక పెద్ద పురోగతిని సిద్ధం చేస్తోందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం జరిగిన 16వ అంతర్జాతీయ రైల్వే పరికరాల ప్రదర్శన ప్రారంభోత్సవం సందర్భంగా అన్నారు. తర్వాత తరం వందే భారత్ 4.0 సాంకేతికత, ప్రయాణీకుల సౌకర్యాలలో వరల్డ్ క్లాస్ బెంచ్‌మార్క్‌ను ఇది నిర్దేశిస్తుందన్నారు. అప్‌గ్రేడ్ చేసే వందే భారత్ 4.0 రైలులో మెరుగైన టాయిలెట్లు, మెరుగైన సీటింగ్ , మెరుగైన కోచ్ పనితనం ఉంటాయని రైల్వే మంత్రి తెలిపారు. రాబోయే 18 నెలల్లో దీనిని ప్రారంభించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం వందే భారత్ 3.0 ఇప్పటికే అంతర్జాతీయ రైళ్లతో పోటీ పడుతోంది. జపాన్, యూరప్‌లోని రైళ్ల కంటే 52 సెకన్లలో 0 నుండి 100 కి.మీ. వేగాన్ని అందుకుంటుంది. అదే సమయంలో తక్కువ శబ్దం, కంపనాన్ని ఉత్పత్తి చేస్తుంది. దీన్ని తదుపరి స్థాయికి తీసుకెళ్తామని రైల్వే మంత్రి తెలిపారు. వందే భారత్ 4.0 తో పాటు, బుల్లెట్ రైలు నెట్‌వర్క్‌ల మాదిరిగానే ప్రత్యేకమైన హై-స్పీడ్ ప్యాసింజర్ రైలు కారిడార్‌లను అభివృద్ధి చేస్తామని రైల్వే మంత్రి తెలిపారు. గరిష్ఠంగా గంటకు 350 కి.మీ వేగంతో ప్రయాణించడానికి వీటిని రూపొందిస్తారు. ఈ కారిడార్లు వికసిత్ భారత్ కింద 2047 నాటికి దాదాపు 7వేల కి.మీ ప్రత్యేక మార్గాలను నిర్మించే ప్రణాళికలో భాగం. అలాగే అమృత్ భారత్ రైళ్లను కూడా వెర్షన్ 4.0కి అప్‌గ్రేడ్ చేస్తున్నారు. కొత్త తరం కోచ్‌లు, పుష్-పుల్ లోకోమోటివ్‌లు రాబోయే 36 నెలల్లో పరీక్షకు సిద్ధంగా ఉన్నాయి. భద్రత పరంగా మన స్వదేశీ ఆటోమేటిక్ రైలు రక్షణ వ్యవస్థ అయిన కవచ్ 4.0 ని అమలు చేస్తున్నారు. అయితే కవచ్ 5.0 350 కి.మీ. వేగంతో నడిచే రైళ్లకు సపోర్ట్ చేయనుంది. పూర్తిగా దేశీయంగా అభివృద్ధి చేసిన 2400-హార్స్‌పవర్ హైడ్రోజన్-శక్తితో నడిచే రైలును కూడా తయారు చేయనున్నట్లు రైల్వే మంత్రి తెలిపారు. ఇందులో ప్రపంచ స్థాయి నాణ్యత ప్రమాణాలను పాటించాలని తయారీదారులను మంత్రి కోరారు, నాసిరకం పదార్థాలను సరఫరా చేసేవారు బ్లాక్‌లిస్టింగ్‌తో

# డోర్ లాక్ వల్ల పెరిగిన మృతులు- నాన్ ఏసీ బస్సు ఏసీగా ఛేంజ్- రాజస్థాన్ ప్రమాదంలో కీలక విషయాలు



రాజస్థాన్‌లో చోటుచేసుకున్న బస్సు అగ్నిప్రమాదం దేశాన్ని షాక్‌కు గురిచేసింది. జైసల్మేర్‌లో మంగళవారం రాత్రి ఓ ప్రైవేట్ ఏసీ స్లీపర్ బస్సులో మంటలు చెలరేగి 20 మంది ప్రాణాలు కోల్పోవడం హృదయ విదారకంగా మారింది. ఈ ప్రమాదంపై పోలీసులు, రవాణా శాఖ అధికారులు దర్యాప్తును ముమ్మరం చేశారు. ప్రారంభ దశలోనే కీలక విషయాలను వెల్లడించారు.

**డోర్ లాక్ అవడం వల్లే ప్రాణ నష్టం!**

ఏసీ స్లీపర్ బస్సులో అగ్ని ప్రమాదం సంభవించగానే ఆటోమేటిక్ డోర్ లాక్ సిస్టమ్ యాక్టివేట్ అయ్యిందని, అందువల్ల ప్రయాణికులు బయటపడలేకపోయారని జైసల్మేర్ అదనపు ఎస్పీ కైలాశ్ దాన్ తెలిపారు. "మంటలు చెలరేగిన వెంటనే తలుపు మూసుకుపోయింది. బస్సులోని ప్రయాణికులు తప్పించుకునేందుకు ప్రయత్నించినా తలుపు తెరుచుకోలేదు. అందుకే సీట్ల మధ్య, కిటికీల వద్దే మృతదేహాలు కన్పించాయి" అని ఆయన వివరించారు.

**ఆర్మీ సహాయం- భయానక దృశ్యాలు**

ఈ ప్రమాదం ఆర్మీ యుద్ధ స్మారకానికి సమీపంలో జరిగింది. గమనించిన ఆర్మీ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని రక్షణ చర్యలు చేపట్టారు. కానీ అప్పటికే మంటలు బస్సు మొత్తాన్ని ఆవహించాయి. బస్సుకు ఒకే డోర్ ఉండటంతో బయటపడడం కష్టమైపోయింది. కొంతమంది ప్రయాణికులు కిటికీలను బద్దలుకొట్టి తప్పించుకున్నారు. అయితే 19 మంది బస్సులోనే కాలిపోయి మరణించగా, మరో వ్యక్తి ఆసుపత్రికి తరలిస్తుండగా ప్రాణాలు కోల్పోయాడు. మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోవడంతో డీఎన్ఏ పరీక్షల ద్వారా గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోంది.

**షార్ట్ సర్క్యూటా? బాణసంచా కారణమా?**

జైసల్మేర్ నుంచి బయల్దేరిన కేవలం 10 నిమిషాలకే ఈ ప్రమాదం జరిగింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధరించారు. అయితే బస్సులో బాణసంచా (ఫైర్ క్రాకర్స్) కూడా ఉన్నాయా అన్న అంశంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆ కోణంలోనూ విచారణ కొనసాగుతోంది.

**అసలు బస్సు ఏసీదేనా?**

ఈ ఘటనతో రవాణా శాఖ అధికారులు కూడా దిగ్భ్రాంతికి గురయ్యారు. చిత్తౌడ్‌గఢ్‌లో నమోదు అయిన ఈ బస్సు అసలు నాన్ ఏసీ బస్సుగా రిజిస్టర్ చేసి ఉన్నట్లు తెలిసింది. కానీ యజమాని నిబంధనలకు విరుద్ధంగా దానిని ఏసీ స్లీపర్‌గా మోడిఫై చేసినట్లు బయటపడింది. ఈ మార్పు గురించి ట్రాన్స్‌పోర్ట్ శాఖకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని అధికారులు తెలిపారు.

**కలెక్టర్ తనిఖీలు- రికార్డులు సీజ్**

ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు చిత్తౌడ్‌గఢ్ జిల్లా కలెక్టర్ ఆలోక్ రంజన్ స్వయంగా రవాణా కార్యాలయాన్ని సందర్శించి విచారణ చేపట్టారు. రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ నేమీచంద్ పారీక్, జిల్లా ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ నీరజ్ షా నుంచి వివరాలు సేకరించారు. వారు ఇచ్చిన సమాచారం ప్రకారం, బస్సు మే 21న బిల్లింగ్ అయ్యి మూడు నెలల్లో బాడీ నిర్మాణం పూర్తి చేశారు. సెప్టెంబరులో రిజిస్ట్రేషన్ జరగ్గా, అక్టోబర్ 1న రోడ్డు మీదకు వచ్చింది. కేవలం 14 రోజులకే ఈ ఘోర ప్రమాదం జరిగింది.

**"మోడిఫికేషన్ ఎలా జరిగిందో విచారణలో తేలుతుంది"**

జిల్లా ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ నీరజ్ షా మాట్లాడుతూ, "ఈ బస్సు నాన్ ఏసీగా నమోదైంది. కానీ యజమాని ఏసీగా మార్పు చేసినట్లు తెలుస్తోంది. ఇది ఎలా జరిగిందో, ఎవరెవరికి సమాచారం ఉందో అన్నది దర్యాప్తు తర్వాత తేలుతుంది" అని తెలిపారు. ప్రమాదంలో నిర్లక్ష్యం, నిబంధనల ఉల్లంఘనలపై బస్సు యజమానిపై కేసు నమోదు చేశారు. ఆయనకు చెందిన ఇతర బస్సులను కూడా అధికారులు తనిఖీ చేస్తున్నారు.

ప్రజల ఆగ్రహం %-% భద్రతపై ప్రశ్నలు

కొత్త బస్సు, ఆధునిక సదుపాయాలు ఉన్న వాహనంలో ఇంత భయానక ప్రమాదం జరగడంతో ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. బస్సుల్లో భద్రతా ప్రమాణాలపై, ఆటోమేటిక్ లాక్ వ్యవస్థలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రవాణా నిబంధనల ఉల్లంఘన, సాంకేతిక నిర్లక్ష్యం ప్రాణాంతకంగా మారవచ్చని జైసల్మేర్ ఘటన మరోసారి గుర్తుచేస్తోంది. ప్రస్తుతం ఘటనపై పోలీసు, రవాణా శాఖలు సంయుక్తంగా దర్యాప్తు చేపట్టాయి.

# స్టాలిన్ సర్కార్ సంచలన నిర్ణయం

వ్యతిరేకంగా తమిళనాడు శాసనసభ ఇటీవల ఒక కీలకమైన తీర్మానాన్ని ఆమోదించింది. అధికార భాషలపై ఏర్పాటు చేసిన పార్లమెంటరీ కమిటీ నివేదికలోని సిఫారసులను అమలు చేయవద్దని ఆ తీర్మానంలో కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఈ తీర్మానాన్ని అసెంబ్లీలో ప్రవేశపెడుతూ సెప్టెంబర్ 9వ తేదీన రాష్ట్రపతికి పార్లమెంటరీ కమిటీ నివేదించిన సిఫారసులు తమిళం సహా ఇతర రాష్ట్రాల భాషలకు, వాటిని మాట్లాడే ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు. ఆ తీర్మానంలో మరో ముఖ్యమైన అంశాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. హిందీయేతర భాషలు మాట్లాడే రాష్ట్రాలకు భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఇచ్చిన హామీకి పార్లమెంటరీ కమిటీ సిఫారసులు వ్యతిరేకంగా ఉన్నాయని పేర్కొన్నారు. అప్పట్లో నెహ్రూ ఇచ్చిన హామీ ప్రకారం హిందీయేతర రాష్ట్రాలు కోరుకునేంత వరకు ఆంగ్లం అధికారిక భాషగా కొనసాగుతుంది. ఈ తీర్మానాన్ని తమిళనాడు అసెంబ్లీ పూర్తి మద్దతుతో ఆమోదించింది. ఈక్రమంలోనే తాజాగా హిందీ హోర్డింగ్‌లు, వినోద మాధ్యమాలపై నిషేధం కోరుతూ బిల్లును తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించడంతో అంతా ఆశ్చర్యపోతున్నారు.

# రేవంత్ పర్యటనలో కనిపించని కొండా సురేఖ

ప్రభుత్వం ఆమెకు ఊహించని షాక్ ఇచ్చింది. కొండా సురేఖ అటవీ శాఖలో డిప్యుటేషన్, బదిలీలు అన్ని సుమంత్ చెప్పినట్టే జరిగేవని తీవ్ర ఆరోపణల నేపథ్యంలో ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఇక రేవంత్ సర్కార్ ఇచ్చిన షాక్ కు కొండ సురేఖ ఇంకా కోలుకోలేకపోతున్నారు. ఈ క్రమంలోనే ఆమె సీఎం రేవంత్ రెడ్డి హన్మకొండ లో పర్యటిస్తున్నా రాలేదని స్థానికంగా చర్చ జరుగుతుంది. ఇక మరోవైపు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి కొండా సురేఖకు మధ్య ఉన్న విభేదాల నేపథ్యంలో ఆమె ఈ కార్యక్రమానికి హాజరు కాలేదని తెలుస్తుంది. కాగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి తల్లి కాంతమ్మ ఇటీవల మరణించిన నేపథ్యం లో హన్మకొండ లోని పి జీ ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన మాతృ యజ్ఞం కార్యక్రమం లో పాల్గొని ఆమె చిత్రపటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. అంతకుముందు హన్మకొండ లోగల ఆర్ట్స్ %డ% సైన్స్ కళాశాల మైదానం లోగల హెలిప్యాడ్ వద్ద కు చేరుకున్న ముఖ్యమంత్రి కి నగర మేయర్ గుండు సుధారాణి స్వాగతం పలికారు. ఈ సందర్భం గా హెలిప్యాడ్ వద్ద బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ముఖ్యమంత్రికి పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దనసరి అనసూయ(సీతక్క), అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సి ఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ చైర్మెన్ సిరిసిల్ల రాజయ్య, లోక్ సభ సభ్యులు డా. కడియం కావ్య, బలరాం నాయక్ లు పాల్గొన్నారు. అంతేకాదు ప్రభుత్వ విప్ రామా చంద్రూ నాయక్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ,కడియం శ్రీహరి, కే ఆర్ నాగరాజు, రేవూరి ప్రకాశ్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. అయితే కొండా సురేఖ ముఖ్యమంత్రి వచ్చినప్పటికీ కార్యక్రమానికి హాజరు కాకపోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# జూబ్లీహిల్స్ ప్రచారానికి కేసీఆర్

అనివార్యమయ్యాయి. ఆయన భార్య మాగంటి సునీత గోపీనాథ్‌ను బీఆర్ఎస్ బరిలోకి దింపింది. మంగళవారం (అక్టోబర్ 14) తమ అభ్యర్థికి కేసీఆర్ బీఫామ్ అందజేశారు. ఈ క్రమంలో అధైర్య పడొద్దని సునీతా గోపీనాథ్‌కు కేసీఆర్ ధైర్యం చెప్పినట్లు తెలుస్తోంది. తాను కూడా జూబ్లీహిల్స్ ప్రచారంలో పాల్గొంటానని కేసీఆర్ హామీ ఇచ్చినట్లు సమాచారం.

**జూబ్లీహిల్స్ రోడ్డు షోలో..**

ఈ ఏడాది ఏప్రిల్‌లో వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ నిర్వహించారు. ఈ బహిరంగ సభకు కేసీఆర్ వచ్చారు. పవర్‌ఫుల్ స్పీచ్ ఇచ్చి పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. అయితే ఆ తర్వాత కేసీఆర్ మళ్లీ ప్రజాక్షేత్రంలో కనిపించలేదు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో అడుగుపెట్టబోతున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఎన్నికల్ల గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహాలను ఎప్పటికప్పుడు పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేస్తున్న కేసీఆర్ ఈ నెల 19 జూబ్లీహిల్స్‌లో నిర్వహించే రోడ్డు షోలో పాల్గొంటారని ప్రచారం జరుగుతోంది. ఈ మేరకు బీఆర్ఎస్ సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అయితే ఈ రోడ్డు షోలో పాల్గొనే విషయాన్ని పార్టీ అధికారికంగా ప్రకటించలేదు. కాగా, కేసీఆర్ ఒక్కసారి వస్తే చాలు అన్న భావనలో పార్టీ శ్రేణులు ఉన్నట్లు తెలుస్తోంది. మరి కేసీఆర్ వస్తారా లేక ఈ ఎన్నికలను కేటీఆర్, హరీశ్ రావు ప్రచారంతో సరిపెడతారా అనేది వేచి చూడాలి. అనేక సమీకరణాల తర్వాత కాంగ్రెస్ పార్టీ సీనియర్లను పక్కన పెట్టి నవీన్ యాదవ్‌ను రంగంలోకి దింపింది. ఆయనకు మజ్లిస్ మద్దకు కూడా ఉందని టాక్ వినిపిస్తోంది. పలుమార్లు ఇదే స్థానం నుంచి పోటీ చేసిన అనుభవం కూడా నవీన్ యాదవ్‌కు ఉండటంతో బీఆర్ఎస్‌కు గట్టి పోటీ ఇచ్చేలా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవాలంటే బీఆర్ఎస్ వ్యూహాలకు పదును పెట్టాలి. కేసీఆర్ ప్రచారంలో పాల్గొంటే ప్రజలను ఆకర్షించే అవకాశం ఉంది.

# శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం

ఆయన కీలక ప్రసంగం చేయనున్నారు. ఈ మేరకు ఆస్ట్రేలియా కౌన్సులేట్ జనరల్ హిల్లెరీ మెగిచీ ఆహ్వానం పలికారు. సదస్సులో భాగంగా తెలంగాణలోని లైఫ్ సైన్సెస్ రంగంపై ఆయన మాట్లాడనున్నారు. లైఫ్ సైన్సెస్ ప్రాముఖ్యతను వివరించనున్నారు. దేశంలో ఈ గౌరవం దక్కిన తొలి మంత్రిగా శ్రీధర్ బాబు నిలిచారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడంతో ఈ సదస్సు కీలకంగా మారనుంది. మరోవైపు తెలంగాణలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో ప్రధాన పార్టీల మధ్య కీలక పోరు నెలకొంది. ఈ క్రమంలో మంత్రి శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఎవరూ ఆపలేరని అన్నారు. జూబ్లీహిల్స్‌లో తమ గెలుపు అప్పుడే ఖారారైందన్నారు. బీజేపీ రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున ఓట్ చోరీ కి పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయని మండిపడ్డారు.

# నామినేషన్ వేసిన మాగంటి సునీత

హైదరాబాద్ జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గానికి జరగనున్న ఉపఎన్నికల ప్రక్రియ వేడెక్కింది. బీఆర్ఎస్ పార్టీ తరపున అభ్యర్థిగా దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అర్ధాంగి మాగంటి సునీత తన నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఇతర ముఖ్య నేతలతో కలిసి ఈరోజు ఆమె షేక్‌పేట్ తహసీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి తొలి సెట్ నామినేషన్ పత్రాలను సమర్పించారు. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో ఈ ఉపఎన్నిక అనివార్యమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, ఈ స్థానాన్ని తిరిగి కైవసం చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ అత్యంత పట్టుదలగా ఉంది. ఈ నెల 21వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. అక్టోబర్ 22న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకునేందుకు అక్టోబర్ 24వ తేదీ వరకు గడువు విధించారు. నవంబర్ 11న పోలింగ్ జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడిస్తారు.

# జూబ్లీహిల్స్ బరిలో దీపక్ రెడ్డి ప్రకటన విడుదల చేసిన బీజేపీ

హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పోటీ చేసే అభ్యర్థిపై బీజేపీ ప్రకటన చేసింది. గతంలో ఇదే స్థానం నుంచి పోటీ చేసిన లంకల దీపక్ రెడ్డినే మరోసారి బరిలో ఉంచాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆ పార్టీ అధినాయకత్వం ప్రకటన విడుదల చేసింది. బీజేపీకి ఈ ఉపఎన్నిక ఛాలెంజ్ అనే చెప్పొచ్చు. గ్రేటర్ పరిధిలో ఆ పార్టీకి కార్పొరేటర్లు అధిక సంఖ్యలో ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో జూబ్లీహిల్స్ లో జెండా ఎగరవేయాలని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. ఇందులో భాగంగానే జూబ్లీహిల్స్ లో పాగా వేయాలని పార్టీ అధినాయకత్వం భావిస్తోంది. ఇందుకోసం ముగ్గురు పేర్లను పరిశీలించిన పార్టీ అధినాయకత్వం చివరగా లంకల దీపక్రెడ్డికే అవకాశం దక్కింది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికను ప్రాధాన్యంగా తీసుకున్న రాష్ట్ర బీజేపీ, ఈ ఎన్నికను సమర్థంగా సమన్వయం చేసేందుకు ఉప ఎన్నిక మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేసింది. పాబూత్ స్థాయి కార్యకలాపాల వరకు ఎన్నికల వ్యూహాలను సమన్వయం చేసే బాధ్యతలు చూస్తోంది. స్థానిక సమస్యలను సేకరించడం, ప్రచారాన్ని సమర్థవంతంగా నడిపించడం వంటి బాధ్యతలను ఈ కమిటీ చేపట్టే పనిలో ఉంది. ఇక జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మొత్తం 3,87,206 మంది ఓటర్లు ఉన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో పోలింగ్ శాతం 47.49 నమోదైంది. ఈ నియోజకవర్గం నుంచి మాగంటి గోపీనాథ్ వరుసగా 3 పర్యాయాలు విజయం సాధించారు. 2023 ఎన్నికల్లో మాగంటి 80,549 ఓట్లు సాధించగా సమీప కాంగ్రెస్ అభ్యర్థి అజాహరుద్దీన్కు 64,212 ఓట్లు దక్కాయి. బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన దీపక్ రెడ్డికి 25,866 ఓట్లు దక్కాయి.

మరోవైపు ఈ ఉపఎన్నికలో బీఆర్ఎస్ నుంచి మాగంటి సునీత పోటీ చేయనుండగా.. కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్ బరిలో ఉండనున్నారు. ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఈ నెల 21వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. అక్టోబర్ 22వ తేదీ వరకు నామినేషన్ల పరిశీలన ఉంటుంది. 24వ తేదీ దాకా ఉపసంహరణకు అవకాశం ఇచ్చారు. ఉప ఎన్నిక పోలింగ్ వచ్చే నెల 11న ఉంటుంది. 14న కౌంటింగ్ జరిగి ఆ తర్వాత ఫలితాలు వెల్లడిస్తారు.

సత్యమేవ జయతే
గురువారం16 అక్టోబర్2025

## ఉద్యాన పంటల సాగులతో రైతులకు లాభదాయకం.





తొలిసమయం:ఇనుగుర్తి, అక్టోబర్15 :ఇనుగుర్తి మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఐ సి ఏ ఆర్ -ఐఐఎన్ఆర్ తరుపున ఎస్సీ కులాల ఉపప్రణాళిక ఆర్థిక సౌజన్యంతో జేవిఆర్ ఉద్యాన పరిశోధన స్థానం మల్యాల మహబూబాబాద్ వారి ఆధ్వర్యంలో ఎస్సీ కులాల రైతులకు ఉచిత మామిడి మొక్కలను ఇనుగుర్తి వ్యవసాయ అధికారి భాస్కర్ ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం జి వి ఆర్ పరిశోధన శాస్త్రవేత్త డాక్టర్ ప్రశాంత్ తో హెచ్ఆర్ఎస్ అధికారి అయిన ఇనుగుర్తి గ్రామ నివాసి ఎన్నమళ్ళ వేద ప్రసన్న మామిడి మొక్కలను పంపిణీ జరిగింది. శాస్త్రవేత్త డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ ఉద్యాన పంటలకు రైతులను ప్రోత్సహించేందుకు మల్యాల విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు రైతులందరికీ అందుబాటులో ఉంటారని ఈ సందర్భంగా తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి గ్రామ తాజా మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, మరియు ఎస్సీ కులాల రైతులు నాగేల్లి వెంకన్న, బేతమల్ల యాకయ్య, ఎన్నమాళ్ళ యాకయ్య, ఎన్నమళ్ళ భారతమ్మ, నాగేల్లి చెన్నయ్య,దేవులపల్లి వెంకన్న, పగిడిపెల్లి సురేష్ పప్పుల ఎల్లయ్య, రైతులు పాల్గొన్నారు.

## పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో CPR అవగాహన కార్యక్రమం





తొలి సమయం పెబ్బేరు అక్టోబర్15 పీహెచ్సీ ఈ రోజు పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవరణలో మండల వైద్యాధికారి డాక్టర్ ప్రవళిక మేడమ్ ఆధ్వర్యంలో పెబ్బేరు పట్టణ ప్రజలకు మరియు వైద్య సిబ్బంది కి సీపీఆర్ అవగాహన కార్యక్రమము నిర్వహించబడింది. హృదయ ఆపద సమయంలో తీసుకోవలసిన అత్యవసర చర్యలపై వివరంగా అవగాహన కల్పించారు. %జూ=% పద్ధతి గురించి ప్రాక్టికల్ మరియు టీవీ ద్వారా ప్రజలకు శిక్షణ అందించారు. అలాగే ప్రతిజ్ఞ కూడా చేయించడం జరిగిందిఇట్టి కార్యక్రమంలో హెూమియో ఆసుపత్రి డాక్టర్ వసుంధర దేవి మేడమ్ గారు, హెల్త్ సూపర్వైజర్ పార్వతి, స్వరూపరాణి, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్ గౌడ్, స్టాఫ్ నర్సింగ్ ఆఫీసర్ కృష్ణ, ఊర్మిళ, ఫార్మా ఆఫీసర్ కుమారి, గోపాల్ గౌడ్, %ూచీవీ% శారద, ఆశ కార్యకర్త లు మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు

## మహా సిమెంట్ గోదాం ప్రారంభం






తొలి సమయం పెబ్బేరు అక్టోబర్ 15 పెబ్బేరు మండలంలోని “మై హెూమ్ సిమెంట్ ప్రైవేట్ లిమిటెడ్” వారి మహా సిమెంట్ కంపెనీ గోదాం ప్రారంభం అయినది. నాణ్యతకు పేరుగాంచిన మహాశక్తి, మహా సిమెంట్ ,మహా హెచ్. డి, లాంటి ఎన్నో ఎన్నో రకాల క్వాలిటీ సిమెంట్ “మహా సిమెంట్” అలాంటి గొప్ప మహా సిమెంట్ బుధవారం రోజు వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో ప్రారంభించారు. ఈ సిమెంట్ డీలర్లకు అందుబాటులో ఉంటూ, గృహ నిర్వాహకులకు అతి తక్కువ సమయంలో మహా సిమెంట్ డెలివరీ చేయుటకు పెబ్బేర్ లో కంపెనీ గోదామును ప్రారంభించినట్లు మహా సిమెంట్ అధికారులు తెలియజేశారు.

# రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వనపర్తి వారి ఆధ్వర్యంలో గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు.

### సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం బాల బాలికలను రక్షించడంలో భాగంగా.

తొలి సమయం పెబ్బేరు అక్టోబర్ 15పెబ్బేరు మండలోని యాపర్ల గ్రామంలో నూతన గ్రామ స్థాయి బాల పరిరక్షణ కమిటీ వేయడం జరిగిందిఈ కమిటీకి చైర్మన్ గా స్పెషల్ ఆఫీసర్ ముబీన్ గారు, మరియు పంచాయితీ కార్యదర్శి జ్యోతి గారు , కన్వీనర్ గా హెడ్ మాస్టర్ శ్రీనివాస్ రెడ్డి , మెంబెర్స్ గా అంగన్వాడీ టీచర్ నీలవర్ణా, ఆశ వర్కర్ సౌందర్య ని ఎన్నుకోవడం జరిగింది.ఏవరైనా 18 సంవత్సరాలు నిండని అమ్మాయికి , 21 సంవత్సరాలు నిండని



అబ్బాయికి పెళ్లిళ్లు చేయకూడదని, పిల్లలని బడికి మాన్పించి పనిలో ఉంచినట్లు అయితే... బాలకార్మిక చట్టం కింద కేసు నమోదు చేయడం జరుగుతుందని అలాగే బాల్యవివాహాలు చేసిన, బాలల వేధింపులకు గురిచేసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 లేదా 112 మరియు పోలీస్ 100 వారికి సమాచారం అందించాలని తెలియచేయడం జరిగింది.

ఇలాంటి పనులను చేసిన, ప్రోత్సహిస్తే, 2 సంవత్సరాల జైలు శిక్ష మరియు 1లక్ష జరిమానా లేదా రెండు విధిస్తూ చట్టపరమైన చర్యలు ఉంటాయని %=ఙూ% సోషల్ మోబిలిజర్ ముబీనా గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, మహిళలు, యువకులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు..

# దేవాలయ భూమి సాగుకు వేలం పాట








### నిర్వహించిన ఎండోమెంట్ కమిషనర్ సంవత్సరానికి 4 లక్షల 17వేల ఆదాయం

తొలి సమయం పెబ్బేరు అక్టోబర్ 15 పెబ్బేరు మండల పరిధిలోని తిప్పాపల్లె గ్రామ అంజనేయ స్వామి దేవాలయానికి సర్వే నెంబర్ 322లో 11.02 ఎకరాలు, సర్వేనెంబర్ 323/1 లో 12.03 మొత్తం 23 ఎకరాల 05 కుంటల భూమి ఉన్నప్పటికీ సరైన ఆదాయం లేక తిరుప్పాయిపల్లి ఆంజనేయస్వామి గుడిలో ధూప దీప నైవేద్యాలకు , ఆలయ పూజారికి ఆదాయం లేక సరియైన పూజలు పునస్కారాలు కొనసాగ లేకపోయేవి.

గ్రామస్తుల పట్టుదల, దేవాదాయ శాఖ అధికారుల చిత్తశుద్ధి తో ఈ సంవత్సరం మొత్తం 23 ఎకరాల ఐదు గంటల భూమిని రెండు సంవత్సరాల గాను బహిరంగ వేలం నిర్వహించగా సంవత్సరానికి నాలుగు లక్షల పదిహేడు వేల గుత్తతో కొంతమంది రైతులు జెండా పాట పాడారు. తిరిగి 2026- 27 సంవత్సరాల కూడా నాలుగు లక్షల పదిహేడు వేలు చెల్లించాల్సి ఉందని దేవాదాయ శాఖ అధికారులు స్పష్టం చేశారు.

ఈ వేలం నిర్వహణలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మదనీశ్వర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరమ్మ, ఎండోమెంట్ ఆఫీసర్ ఆంజనేయులు, సత్య చంద్రారెడ్డి, గ్రామస్తులు మహేశ్వర్ రెడ్డి ,ఎల్ల స్వామి వీరస్వామి, పెద్ద ఎత్తున రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.వేలం నిర్వహణలో ఎలాంటి గొడవలకు తావు లేకుండా పెబ్బేరు ఎస్ హెచ్ ఓ యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని ప్రశాంతమైన వాతావరణంలో వేల%శీ% నిర్వహించడం జరిగింది. ఇందుకుగాను గ్రామస్తులు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# యువత స్వయం ఉపాధి ని అభివృద్ధి వైపు పెంపొందించుకోవాలి.





తొలి సమయం, వనపర్తి, అక్టోబర్ 15

డిజిటల్ ఫ్లెక్సీ యాడ్స్ ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి వనపర్తి పట్టణంలో ప్రసిద్ధి పొందిన డిజిటల్ ఫ్లెక్సీ యాడ్స్ వేదా యాడ్స్ ప్రథమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేదా యాడ్స్ యజమాని గణేష్ గారి ఆహ్వానం మేరకు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గారు పాల్గొన్నారు.చిన్నారెడ్డి గారు మాట్లాడుతూ.గత ఏడాదిలో కష్టమర్ల విశ్వాసం, ఆశీర్వాదం వల్ల డిజిటల్ ఫ్లెక్సీ వేదా యాడ్స్ విజయవంతంగా ముందుకు సాగిందని,రాబోయే రోజుల్లో మరింత మెరుగైన ముద్రణా సేవలు అందించాలని కోరారు.కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఏఐపిసి ఉపాధ్యక్షులు నాగార్జున, వనపర్తి మండల్ %చీాఖ×% అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు సీనియర్ నాయకులు పెద్దగూడెం బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బి సీ లు 42% రిజర్వేషన్ కచ్చితంగా సాధించుకోవాలి. ఆ దిశగానే మన పోరాటం.





తొలి సమయం, వనపర్తి, అక్టోబర్ 15

ఈనెల 18 వ తేదీన బంద్ జరపాలని పలు సంఘాలకు, సంస్థలకు అఖిలపక్ష ఐక్యవేదిక, బీ సీ ఐక్యవేదిక ల ప్రత్యక్ష, పరోక్ష విజ్ఞప్తి. ప్రతి ఒక్క బీ. సీ లు కదిలి రావాలి... మనకోసం మన హక్కుల కోసం మనమే పోరాడాలి. ప్రతి ఒక్కరూ పక్కన ఉన్న ఒక షాపును బందు చేయించండి బీసీ సోదరులారా.ఆగ్రవర్ణ నాయకుల రాజకీయ క్రీడతో ఆగిపోయిన 42 శాతం బీసీ రిజర్వేషన్లను సాధించే దిశగా ఈనెల 18 వ తేదీన బీసీ జే ఏ సీ తలపెట్టిన బందును విజయవంతం చేయాలని ఈరోజు టి.జి.ఆర్.టి.సి డిపో మేనేజర్, కార్మికులను, మరియు అందుబాటులో ఉన్న సంఘాలు ప్రైవేట్ కాలేజీలు, స్కూలు, వర్తక సంఘ%శీ%, క్లాత్ షోరూం, బులియన్ మార్కెట్, స్వర్ణకారుల సంఘం, చికెన్ షాపులు , టెంట్



హౌస్, సంఘాలకు ప్రత్యక్షంగా కలిసి బంద్ కు సహకరించాలని కోరడం జరిగింది. మిగతా సంఘాలను, సంస్థలను రేపటిలోగా ఫోన్లో గాని ప్రత్యక్షంగా కలిసి సహకరించవలసిందిగా కొరతాము. ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ మేము ఎంత మాకు అంత అనే నిదానంతో ఎవరికీ నష్టం కాకుండా మా హక్కులను సాధించుకుంటామని, మేము ఎవరికీ వ్యతిరేకం కాదని, మాకు రావలసిన రిజర్వేషన్లు మాకు కావాలని కనుక మాకు అందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు, బీ.సీ ఐక్యవేదిక నాయకులు, క్రైస్తవ సంఘ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, బీసీ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

దిన పత్రిక
తొలి సమయం
గురువారం16 అక్టోబర్2025

## దేశ ప్రతిష్టను ఇనుమడింప జేసిన మహెూన్నత వ్యక్తి ఎ.పి. జే.అబ్దుల్ కలాం.



తొలి సమయం, వనపర్తి, అక్టోబర్ 15 భారత మాజీ రాష్ట్ర పతి,భారత క్షిపణి పితామహుడు ఎ.పి.జె అబ్దుల్ కలాం గారి జయంతి సందర్భంగా బి.ఆర్.ఎస్ ఆధ్వర్యములో ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగములో దేశ ప్రతిష్టను ఇనుమడింప జేసిన మహెూన్నత వ్యక్తి, భారత రక్షణకు కృషి చేసిన మహనీయుడు అపర మేధావి,నిరాడంబరుడు,ఆదర్శజీవి ఎ.పి.జె అబ్దుల్ కలాం అని కొనియాడారు.అబ్దుల్ కలాం ఆశయాలు కొనసాగించడానికి కృషి చేస్తామని అన్నారు.నివాళులు అర్పించిన వారిలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ మాజీ కౌన్సిలర్స బండారు. కృష్ణ, కంచ.రవి,నాగన్న యాదవ్ , నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి,స్టార్.రహీమ్ ,యువత అధ్యక్షులు సూర్యవంశం.గిరి, మైనార్టీ అధ్యక్షులు జోహెబ్ హుస్సేన్,మహేశ్వర్ రెడ్డి,ఎస్.గోపాల్,సాదిక్,అలీమ్,మహబూబ్ ఉన్నారు నందిమల్ల.అశోక్ జిల్లా మీడియా కన్వీనర్.

## దశదిన కర్మ కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కుమార్తె ప్రత్యుష.



తొలి సమయం, వనపర్తి, అక్టోబర్ 15 వనపర్తి పట్టణ%శీ%లోని 15 వ వార్డుకు చెందిన %దీ=ూ% పార్టీ మహిళా నాయకురాలు శ్వేత గారి అత్తమ్మ కీ" శే"వార్ల చంద్రకళ గారి దశదిన కర్మలో పాల్గొని పులు వేసి నివాళులు అర్పించిన శ్రీమతి సింగిరెడ్డి ప్రత్యుష రెడ్డి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బండారు కృష్ణ, అబ్దుల్ రహీం,శివ గౌడ్, లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు


## మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ లో చేరిన పెబ్బేరు పట్టణ ఎన్ రాములు గౌడ్





తొలి సమయం పెబ్బేరు అక్టోబర్ 15
ఈరోజు తెలంగాణ భవన్లో గౌరవనీయులు మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారి సమక్షంలో పెబ్బేరు పట్టణానికి చెందిన ఎన్ రాములు గౌడ్ గారు కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది.
ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వనం రాములు యాదవ్ పెబ్బేర్ పట్టణ పార్టీ అధ్యక్షుడు వి దిలీప్ కుమార్ రెడ్డి మాజీ కౌన్సిలర్ చిన్న ఎల్లారెడ్డి గోపి బాబు, సత్య రెడ్డి వడ్డే ఈశ్వర్ శివశంకర్ గౌడ్ ఎద్దుల సాయినాథ్ మధు శ్రీనివాస్ రెడ్డి వడ్డె రమేష్ రమేష్ గౌడ్, తిరుపతయ్య మహేష్ వేణు హుస్సేన్ రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దొంతి కాంతమ్మ కు ఘనంగా నివాళులు



తొలి సమయం, ఇల్లందుఅక్టోబర్, 15.హన్మకొండ లోని పి జి ఆర్ గార్డెన్స్ వడ్డే పల్లి లోనర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి తల్లి గారైన దొంతి కాంతమ్మ గారి పెద్దకర్మకు హాజరై వారి చిత్రపటమ్ నందు నివాళులు అర్పించిన ఇల్లందు, బయ్యారం, మండల కాంగ్రెస్ నాయకులు, ఇల్లందు మాజీ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ టీపీసీసీ మెంబర్, ఎస్.కె జానీ, ఇల్లందు మాజీ మండల అధ్యక్షులు పోశం వెంకటేశ్వర్లు, బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, బర్ల ప్రవీణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గతంలో అవినీతికి పాల్పడిన కారోబార్ ను విధుల్లోకి తీసుకోవద్దని ఎంపీడీవో కు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు.

తొలి సమయం నర్సింహులపేట అక్టోబర్ 15 : నర్సింహులపేట మండలంలో నరసింహపురం బంజర గ్రామపంచాయితీకి చెందిన కారోబార్ రామన్నబోయిన వెంకన్న సెప్టెంబర్ 01/2022న మా గ్రామానికి చెందిన నకిలీ బినామీలతో ఇన్సూరెన్స్ లు (నర్సింహులపేట ఎస్బిఐ బ్రాంచ్) నందు గ్రామ కార్యదరి సంతాకాన్ని ఫోర్జరి చేసిన దానిపై వివిధ పత్రికలలో వరుస కథనాలు రావడం జరిగింది. దీనిపై గ్రామస్తులు అందరం కలిసి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినాము. 9 సెప్టెంబర్ 2025న మా గ్రామానికి చెందిన కారోబార్ (%వ్రూఔ%) రావన్నబోయిన వెంకన్నను ఎంపీడీవో సమక్షంలో గ్రామసభ నిర్వహించి అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కారోబార్ ను గ్రామపంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవ తీర్మానం చేసి విధుల నుంచి తొలగించారు. తొలగించిన నాటి నుండి నేటి వరకు మా గ్రామంలో ఎలాంటి సమస్యలు లేవు. బుధవారం అతని విధులకు తీసుకోవద్దని నరసింహపురం బంజర గ్రామానికి చెందిన కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ క్రమంలో మరలా తిరిగి విధుల్లో చేరేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడని ఎట్టి పరిస్థితుల్లో కారోబార్ గా విధుల్లోకి తీసుకోకూడదని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నీలం వెంకన్న,



కాంగ్రెస్ నాయకులు గంగరబోయిన శ్రీను, నీలం ధనుంజయ్య, గుగులోతు బాబురావు, బీఆర్ఎస్ నాయకులు, మాజీ ఉపసర్పంచ్ కట్లపాపారావు, కట్ల నర్సయ్య, బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు మారపంగు వీరన్న, కాంగ్రెస్, మరియు బీఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు పడిశాల పరిషయ్య, గుగులోతు రవీందర్, పాపా నాయక్, కట్ల నవీన్, కట్ల రవి, సుమారు గ్రామానికి చెందిన 20 మంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు కొరకు సుజాతనగర్ తహసీల్దార్ కి వినతి



సుజాతనగర్ తొలి సమయం అక్టోబర్ 15 బీసీ రిజర్వేషన్ 42 శాతం అమలు చేయాలని కోరుతూసిపిఐ రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా ఈరోజు సుజాతనగర్ తాసిల్దార్ కార్యాలయంలో సుజాతనగర్ సిపిఐ మండల పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేసి వినతి పత్రం అందించిన సుజాతనగర్ సిపిఐ నాయకులు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కుమారి హనుమంతరావు గారు జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్యా దశ్రు గారు సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల రాములు గారు ఏఐటియుసి మండల అధ్యక్షులు వీర్ల మల్లేష్ గారు మాజీ ఎంపిటీసీ ముక్కెర మురళి గారు మూడు గణేష్ గారు భూక్యా శ్రీను గారు ఏఐటీయూసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మేకల వెంకటేష్ గారు గడ్డం రాజేందర్ గారు సిపిఐ నాయకులు కసనబోయిన వెంకన్న గారు కొండపల్లి నాగేశ్వరరావు గారు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లకు బిజెపి బి ఆర్ ఎస్ మోకాలడ్డు -సిపిఐ.

తొలి సమయం, వనపర్తిఅక్టోబర్, 15. 42 శాతం బీసీ రిజర్వేషన్లకు బిజెపి బీఆర్ఎస్ మోకాలు అడ్డుపెడుతున్నాయని సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్ విమర్శించారు. రాష్ట్ర బీసీ హక్కుల సాధన సమితి, బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు రాష్ట్రవ్యాప్త ఆందోళనకు పిలుపు ఇచ్చిన నేపథ్యంలో వనపర్తి అంబేద్కర్ చౌక్ లో మద్దతుగా సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు బిసిద్రోహులు అన్నారు. గతంలో 37% ఉన్న బీసీ రిజర్వేషన్లను టిఆర్ఎస్ ప్రభుత్వం లో 23 శాతానికి తగ్గించారన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 23% రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలు జరిపారు అన్నారు.తెలంగాణ ప్రభుత్వం బీసీ జనాభా లెక్కలు తీసి దాని ప్రకారం 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తే అమలు కాకుండా అడ్డుపడటం దుర్మార్గమన్నారు. టిఆర్ఎస్ అనుచరులు కోర్టులో కేసులు వేసి రిజర్వేషన్లు అడ్డుకున్నారన్నారు. 42 శాతం రిజర్వేషన్ అమలు కాకుండా బిజెపి ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీ ఆమోదించి పంపిన బిల్లును గవర్నర్, రాష్ట్రపతి ఆమోదముద్ర వేయకుండా అడ్డుపడిందన్నారు. బిల్లును ఆమోదించి రాజ్యాంగం 9వ షెడ్యూల్లో చేర్చి ఉంటే 42 శాతం రిజర్వేషన్ కు చట్టబద్ధత లభించేది అన్నారు. తమిళనాడులో ఇదే పద్ధతిలో బీసీ రిజర్వేషన్ అమలు చేశారన్నారు. నిజంగా బీసీలపై ప్రేమ ఉంటే అసెంబ్లీ చేసిన బిల్లుకు గవర్నర్, రాష్ట్రపతి తో ఆమోదముద్ర వేయించి చిత్తశుద్ధి చాటుకోవాలని డిమాండ్




చేశారు. 56% బీసీలను పక్కనపెట్టి 10 శాతం కూడా లేని ఓసీలకు 50 శాతం సీట్లు కావాలని కొట్లాడటం దుర్మార్గమన్నారు. బీసీల నోటికాడి ముద్దను లాక్కున్న బిజెపి, టిఆర్ఎస్ పార్టీలకు బీసీలు బుద్ధి చెప్పాలన్నారు. టిఆర్ఎస్ గులాబీ జెండా బిజెపి కాషాయ జెండా మోస్తున్న ఆ పార్టీలోని బీసీలు ఆలోచించాలన్నారు. బిజెపి బీఆర్ఎస్ ఇదే పద్ధతిన అడ్డుపడితే బీసీలు అంత ఏకమై ఆ పార్టీలను బొంద పెడతారన్నారు. 42 శాతం రిజర్వేషన్ సాధన కొరకు పార్టీలకతీతంగా బీసీలు ఐక్యమై పోరాడాలన్నారు. సిపిఐ నేతలు కళావతమ్మ గోపాలకృష్ణ చిన్న కుర్మయ్య పృధ్వినాదం ఎర్రకుర్మయ్య జయమ్మ శిరీష జ్యోతి శ్రీదేవి వెంకటమ్మ రూప సుప్రియ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అధ్యక్షుడు పోటీలో రాష్ట్ర నాయకులు ఎడవల్లి కృష్ణ



### అబ్జర్వర్ జాన్సన్ అబ్రహం కి అప్లికేషన్ అందజేత సంఘటన్ శ్రీజన్ అభియాన్ %ణజజ% నియామక ప్రక్రియలో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం

తొలి సమయం, భద్రాద్రి కొత్తగూడెంఅక్టోబర్, 15.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం కొత్తగూడెం క్లబ్ నందు ఏర్పాట్ చేసిన సమావేశం కి ముఖ్య అతిధులుగా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి,ఏఐసీసీ అబ్జర్వర్ శ్రీ జాన్సన్ అబ్రహాం (ప్రస్తుతం ఏఐసీసీ సెక్రటరీ)మరియు పిసిసి ద్వారా నియమించబడిన అబ్జర్వేషన్ కార్యవర్గ సభ్యులు సుబ్బారావు,నాగేంద్ర రెడ్డి,,డిసిసి అధ్యక్షులు ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ కార్పొరేషన్ చైర్మెన్ పొదేం వీరయ్య పాల్గొన్నారు ఈ కార్యక్రమములో రాష్ట్ర నాయకులు ఏడవల్లి కృష్ణ డిసిసి అధ్యక్షుడు బరిలో పోటీ చేయడం జరిగింది ఏడవల్లి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేశాను అధికారంలో లేనప్పుడు అధికార బి.ఆర్.యస్ పార్టీ ఎన్ని ఇబ్బందులు పెట్టిన నా పై ఎన్ని కేసులు పెట్టిన బయటపడకుండా కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపించాను,ఏఐసీసీ,పిసిసి ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి ఒక్క కార్యక్రమాన్ని నా భుజస్కందాలపై వేసుకొని ముందుకు తీసుకొని వెళ్ళాను,అనేకమైన ధర్నాలు,రాస్తా రోకోలు భారీగా నాయకులను,కార్యకర్తను కూడగట్టుకొని చేశాను అనేక దీక్ష కార్యక్రమాలు ఏర్పాట్ చేశాను బి.ఆర్.యస్ పార్టీ నాయకులకు నిద్ర లేకుండా వారి గుండెల్లో నిద్రపోయాను,వారు అనాడు నామీద దాదాపు పది కేసులు నమోదు చేయగా ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరుగుతూనే ఉన్నాను,సభ్యత్వ నమోదు కార్యక్రమానికి వస్తె ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అత్యధిక సభ్యత్వ నమోదు కార్యక్రమము నిర్వహించి ఆనాటి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి కి పది లక్షల రూపాయలు అందజేశాను,రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర కి నియోజకవర్గం నుండి భారీగా జన సమీకరణ చేసి కార్యక్రమము విజయవంతం అవడంలో నావంతు కృషి చేశాను,హుజూర్ నగర్,మునుగోడు ఉప ఎన్నికలలో అబ్జర్వగా వెళ్లి నెల రోజులు అక్కడే ఉండి బి.ఆర్.యస్ పార్టీకి చెమటలు పట్టే విధంగా క్యాంపింగ్ నిర్వహించాను,జిల్లా లో పార్లమెంట్ ఎన్నికల్లో అరవై అయిదు వేల ఓట్లు కేవలం కొత్తగూడెం నుండి వేయించడం లో కీలక పాత్ర పోషించాను,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ప్రతి ఒక్క నరియోజకవర్గం లో నాకు అంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న ప్రతి ఒక్కరితో నాకు మంచి సంబంధాలు ఉన్నాయి కావున అధిష్టానం నిను కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవను గుర్తించి నాకు డిసిసి అధ్యక్షుడు పదవి ఇవ్వాలని ఏడవల్లి కృష్ణ తెలిపారు.

దిన పత్రిక
తొలి సమయం
గురువారం16 అక్టోబర్2025

# సమ్మక్క-సారక్క వర్సిటీ లోగో జ్ఞాన జ్యోతి



లిగుమ్మడి లక్ష్మీనారాయణ,
ఆదివాసీ రచయితల వేదిక వ్యవస్థాపకులు,
సెల్: 9182296576




ఈ విద్యా సంవత్సరం నుంచి కేంద్ర ప్రభుత్వం ములుగులో సమ్మక్క-సారక్క కేంద్ర గిరిజన యూనివర్సిటీ తరగతులను ప్రారంభించింది. ఇటీవల కేంద్ర మంత్రులు దర్మేంద్ర ప్రధాన్, కిషన్ రెడ్డిలు యూనివర్సిటీ లోగో ను ప్రారంభించడం జరిగింది. యూనివర్సిటీ లోగో దేశంలోని మిగతా రెండు గిరిజన యూనివర్సిటీల కంటే తనదైన ప్రత్యేకతను చాటుకుంది. ఆసియాలోనే పెద్ద జాతర ఐన మేడారం సమ్మక్క సారక్క తల్లుల త్యాగం, ధైర్యం, సేవా భావం, ఆదివాసీల సంప్రదాయాలు ఉట్టి పడేలా లోగోను తీర్చి దిద్దడంతో ప్రత్యేకతను సంతరించుకుంది. లోగోలో ఏర్పరచిన జ్ఞాన దీపం మానవుల పట్ల సమానతను, చైతన్యమును కలిగించేలా ప్రేరణను ఇస్తుందని లోగో రూపకల్పన ద్వారా తెలుస్తోంది. ప్రతిబింబించిన ఆదివాసీ ప్రజల సంప్రదాయాలు, గౌరవం, ప్రకృతిపట్ల కృతజ్ఞత, జ్ఞానమనే దీపం, సమాజాన్ని చైతన్యవంతం చేయాలనే ప్రధాన దృక్పథాన్ని ప్రతిబింబిస్తుంది.

సమ్మక్క-సారక్క గిరిజన వర్సిటీ లోగో పరిశీలిస్తే.. మధ్యలో ఎర్ర సూర్యుడు-కుంకుమ (వెర్మిలియన్), పసుపు రంగులో సమ్మక్క, సారక్క గద్దెలు, గిరిజన సంస్కృతిలో భాగమైన నెమలి ఈకలు, చుట్టూ జంతు కొమ్ములున్నాయి. కానీ ఆదివాసీ తెగల ఉనికిని గుర్తించే ఆకుపచ్చ రంగును విస్మరించడం వారి అస్తిత్వాన్ని ప్రశ్నిస్తోంది! ఆకుపచ్చ లోటు ప్రకృతిని, అటవీ హక్కులను అనుభవించే ఆదివాసీల ఉనికికి ప్రశ్నార్థకమవుతుంది. వర్సిటీ

SAMMAKKA SARAKKA CENTRAL TRIBAL UNIVERSITY

మోటోను గిరిజన భాషలు, సంస్కృత పదాల సమ్మిళితం చేసి 'దుమ్-జ్ఞాన్-సుదారన్' అని హిందీలో రాశారు. వీటి అర్థం.. దుమ్ అంటే విద్య, జ్ఞాన్ అంటే జ్ఞానం, సుదారన్ అంటే అభివృద్ధి అని, దాని కింది వరుసలో సంస్కృతంలో 'జ్ఞాన్ పరమ్ ధ్యేయమ్' అని ఉంది. లోగోను రూపొందించడంలో సృజనాత్మకత, సాంస్కృతిక అవగాహన, శాస్త్రీయత లోగోకు ప్రత్యేకమైన ఆకర్షణగా, విశ్వవిద్యాలయ ఆత్మను ప్రతిబింబించేలా, ఆదివాసీ ప్రజల సాంస్కృతిక మూలాలను జ్ఞాన కాంతితో మేళవించి ప్రతిభతో ప్రతిష్టాత్మకంగా రూపకల్పన చేయడం జరిగింది.

ములుగులో ఏర్పాటు చేసిన సమ్మక్క సారక్క కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం ఆదివాసి సంస్కృతిని పరిరక్షిస్తూ, సమానత, సాధికారత, మరియు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగుతుందనే ఆశాభావంతో రూపకల్పన చేశారు. కానీ తెలంగాణ ఏర్పాటు చట్టంలో చేయబడ్డ ఈ యూనివర్సిటీ ఏర్పాటుకు పదేళ్ల నిర్లక్ష్యం వెంటాడింది. అయినా పూర్తి స్థాయి కోర్సులతో, ఆచార్యుల నియామకంతో, ఆదివాసీ సంస్కృతితో యూనివర్సిటీ నిర్మాణం జరుగలేదు.

కానీ ఈ యూనివర్సిటీ కేంద్రంగా ఆదివాసీ సమస్యలకు పరిష్కార వేదికగా నిలవాలి. అణచివేతలకు గురౌతున్న ఆదివాసీలపై చర్చ జరగాలి. 13 వ శతాబ్దంలోనే అగ్రవర్ణ సమాజం అయిన కాకతీయ రాజులపై పోరాడిన సమ్మక్క సారక్కలకు సరైన గుర్తింపు ఇవ్వాలి. ఆది పోరాట శక్తిగా మిగిలిన వీరవనితల సంస్మరణగా జరుపుకునే జాతరకు జాతీయ గుర్తింపు రాలేదు. మేడారం కేంద్ర బిందువుగా కలిగిన ములుగు జిల్లాకు సమ్మక్క సారక్క నామకరణం చేయాలి. చట్టాలు ఉండి ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనేతరులకు అక్రమ రాజకీయ రిజర్వేషన్లు ఇంకెంత కాలం అమలు చేస్తారు? ప్రభుత్వం పాటిస్తున్న అసమతుల్యమైన విద్యా ఉద్యోగ రిజర్వేషన్ల వల్ల రాజ్యాంగ పరంగా నిజమైన ఆదివాసీలు ఆర్థిక స్వావలంబనకు, సాధికారతకు చేరుకునేదెన్నడు? అంతరిస్తున్న కొన్ని తెగల ఆదివాసీ జనాభాను గణించి తగు చర్యలు తీసుకునేదెన్నడు? ఆదివాసీల సంస్కృతీ సంప్రదాయాలు, ఆదివాసీ మతంపై నిర్ణయం తీసుకోవాలి. ఇత్యాది సమస్యలకు పరిష్కారం దొరకాలి. దేశంలో ఆదిమ పోరాటవీరుల జీవిత చరిత్రలను వెలికి తీయాలి. ఉపాధ్యాయులు, గిరిజన విద్యార్థులు ఈ లోగోలోని ఆత్మను మనసులో దాల్చి "జ్ఞానం ద్వారా శక్తి, శక్తి ద్వారా సేవ, సేవద్వారా సమాజ మార్పు" అనే భావనతో ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఉంది. దేశంలోని మెజారిటీ ఆదివాసీ తెగలకు ఉపయోగపడేలా నిబంధనలు రూపొందిస్తేనే సెంట్రల్ వర్సిటీ లక్ష్యం నెరవేరుతుంది.

## వికలాంగులకు ఎస్సై రూపంలో ఓ అరుదైన సేవకుడు



తొలి సమయం, ఖమ్మంఅక్టోబర్ , 15.వైరా పోలీస్ స్టేషన్ కు ఎస్సై రూపంలో వికలాంగులకు ఓ అరుదైన సేవకుడు ఎస్సై పుష్పాల రామారావు రావటం వైరా మండల ప్రజలు చేసుకున్న ఓ వరంగా చెప్పవచ్చు. ఎస్సై ఉద్యోగ వృత్తిలో ఉంటూ కేసులు, పలు అంశాలపై ఎంత ఒత్తిడి ఉన్న, వాటన్నిటిని అధికమిస్తూ, వికలాంగుల కుటుంబాలకు పెద్ద బిడ్డగా, పెద్దన్నయ్యగా, వారి కుటుంబాలకు పలు రకాల కృత్రిమ కాళ్ల చేతులు అందజేస్తూ, వారి కుటుంబ పోషణకు ఉపయోగపడే విధంగా వైరా ఎస్సై పుష్పాల రామారావు తోడ్పాటును స్పందించడంపై వైరా మండల ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు.

## కనీస వేతనాలు అమలు చేయాలి

### 4లేబర్ కోడ్లను రద్దు చేయాలి

### కార్మికులతో వెట్టి చాకిరీ చేయిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

### సిఐటీయూ.




తొలి సమయం, ఇల్లందుఅక్టోబర్, 15.దేశ జనాభాలో 50 శాతం ఉన్న కార్మికులతో ప్రభుత్వాలు వెట్టి చాకిరీ చేయిస్తున్నాయని సీటు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి అన్నారు. ఏలూరి భవన్ లో జరిగిన సిఐటీయు మండల కమిటీ సమావేశం లో పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల తో వెట్టి చాకిరీ చేయిస్తు కార్మికుల రక్షణ,వేతనం తదితర అంశాలను పట్టించు కోవడం లేదని దేశ వ్యాప్తంగా ఉన్న కమిటీలు జనాభా లో సగం కన్నా ఎక్కువగా ఉన్నారని వారీ భద్రత పట్టించు కాకుండా కార్పోరేట్ శక్తులకు ప్రభుత్వాలు ఊడిగం చేయిస్తున్నారని వాపోయారు.కార్మిక చట్టాల స్థానే 4లేబర్ కోడ్లు తెచ్చారని దానివల్ల కార్మికుల భద్రత రక్షణ హక్కులు లేవని అన్నారు. షేక్ ఫాతిమా అధ్యక్షతన జరిగిన సమావేశం లో మండల కన్వీనర్ తాళ్లూరి కృష్ణ,సుల్తానా,మరియా, చీమల రమణ,సత్యనారాయణ కోరి, కటకం రాజయ్య, ఈసం రాధ తదితరులు పాల్గొన్నారు.

## కొడుకు పట్టించుకోవడం లేదని 3 ఎకరాల భూమిని ప్రభుత్వానికి అప్పగించిన తండ్రి



తొలి సమయం, హనుమకొండఅక్టోబర్, 15.కనిపెంచిన కొడుకు పట్టించుకోవడం లేదనే ఆవేదనతో ఎల్కతుర్తికి చెందిన, మాజీ ఎంపీపీ గోలి శ్యాంసుందర్‌రెడ్డి తన 6 ఎకరాల భూమిలో 3 ఎకరాలను ప్రభుత్వానికి అప్పగించాలని సంచలన నిర్ణయం తీసుకున్నారు.
అక్టోబర్ 14న జిల్లా రెవెన్యూ అధికారుల సమక్షంలో భూమిని అప్పగించే పత్రాలపై సంతకం చేశారు. తల్లిదండ్రులను పట్టించుకోని వారసులకు గుణపాఠం చెప్పాలనే ఉద్దేశ్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ భూమిలో తన భార్య జ్ఞాపకార్థం పాఠశాల నిర్మించాలని ఆయన కోరారు.

## డబుల్ బెడ్ రూమ్ లో ప్రవేశించిన పేదలు ..



తొలి సమయం తొర్రూరు అక్టోబర్ 15 తొర్రూరు డివిజన్ కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి చాలా రోజులు కావడంతో ఇప్పటివరకు కూడా పంపకాలు చేయని అధికారుల అలసత్వం వలన నిరుపేదలైన ప్రజలు ఎదురు చూసి చూసి ఈరోజు సిపిఎం ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలోకి వెళ్లడం జరిగింది ఇట్టి విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మార్వో రెవెన్యూ అధికారులు తక్షణమే ఖాళీ చేయాలంటూ ఆదేశించడం జరిగింది. అయినాను కొన్ని సంవత్సరాలుగా కట్టి వదిలేసిన ఇండ్లలోకి ప్రవేశించి ఉన్నారుచీకటి లో పేదలకు ఏమైనా జరిగితే పూర్తి బాధ్యత తొర్రూరు %వీ=ా% శ్రీనివాస్ బాధ్యత వహించాలిసీపీఎం పార్టీ జిల్లా నాయకులు అశోక్ ,ఎండి యాకుబ్ లు అధికారులను హెచ్చరించారు
%వీ=ా% గో బ్యాక్ అంటూ నినాదాలు చేసిన పేదలుఅధికారుల కుట్రలు ఆపాలి. పేదలకు న్యాయం చేయాలి.ప్రభుత్వం ,అధికారులు కలిసి పేదలకు అన్యాయం చేయాలని చూస్తే అభాసుపాలు అవ్వడం కయం.పేదల పక్షమ పెద్దల పక్షమా తెలుసుకునే సమయం వచ్చింది..సీపీఎం పోరాటాలు వర్ధిల్లాలి..
పేదలకు డబల్ బెడ్ రూములు వచ్చేలా చూడాలి...

# బిసి జెఎసి చేపట్టిన 'బంద్ ఫర్ జస్టిస్' రాష్ట్ర బంద్ కు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ, సంపూర్ణ మద్దతు

### బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలుకు వ్యతిరేకంగా ఉన్న బీజేపీని గద్దె దింపాలి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు.




తొలి సమయం , అశ్వాపురంఅక్టోబర్, 15. బిసి రిజర్వేషన్ల సాధనకు వివిధ బిసి సంఘాలతో ఏర్పడిన 'బిసి ఐక్య కార్యాచరణ కమిటీ'-(బిసి జెఎసి) 'బంద్ ఫర్ జస్టిస్' పేరుతో ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్ కు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ, సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని, బంద్ లో ప్రత్యక్షంగా రాష్ట్ర వ్యాప్తంగా పాల్గొంటామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావుతెలిపారు. ఈనపల్లి పవన్ సాయి అధ్యక్షతన జరిగిన సిపిఐ మండల కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమ తరహాలోనే ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని సూచించారు. బిసి బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైన ఉందని స్పష్టం చేశారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద నిన్న హైకోర్టు స్టే విధించడంతో, రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయి. దీనికి ప్రధాన కారణం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని. ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రాతినిథ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు,కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి, వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన, సర్వే నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు కేంద్రానికి పంపించినా స్పందించలేదన్నారు. శాసనసభలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్కు పంపించినా ఆమోదించకపోవడం వల్లే రిజర్వేషన్లు ఆగిపోయాయన్నారు. బీజేపీ కులతత్వ, మనువాద పార్టీ అయినందున, కుల వ్యవస్థ, అసమానతలు ఉండాలని, మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని కోరుకుంటుందని ఆరోపించారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలకు రావాల్సిన హక్కులన్నింటినీ కాలరాస్తున్నదని ధ్వజమెత్తారు. బీసీల పట్ల బీజేపీ కి చిత్తశుద్ధి ఉంటే తొమ్మిదివ షెడ్యూలులో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ ద్వారా అవసరమైతే కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటును సమావేశపరిచి, ఆ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. రిజర్వేషన్లు 50 శాతం పరిమితి పేరుతో ఏళ్ళ తరబడి బిసిల రిజర్వేషన్ పెంపు అంశాన్ని నాన్చడం ఏ మాత్రం తగదన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల(ఈడబ్ల్యూ ఎస్) రిజర్వేషన్ వర్తింపులో ఈ పరిమితిని ఇప్పటికే దాటి పోయిన విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలన్నారు. గవర్నర్ వద్ద పెండింగ్ ఉన్న బిల్లులు నిర్ణీత కాలపరిమితి లోగా ఆమోదం లభించకపోతే, నోటిఫై చేయవచ్చని తమిళనాడు కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పరిశీలించాలన్నారు.రాష్ట్రం నుండి ప్రాతినిథ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తేవడానికి ఎటువంటి ప్రయత్నమూ చేయలేదన్నారు. కేంద్రంలో అధికారంలో బీజేపీ ఉండడం వల్లనే ఈ రోజు ఈ రిజర్వేషన్లు అమలు కాని పరిస్థితి ఏర్పడిందని, బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు కావాలంటే రాష్ట్రంలో, కేంద్రంలో బీజేపీని భూస్థాపితం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలోసిపిఐ మండల సహాయ కార్యదర్శులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి, ఈనపల్లి పవన్ సాయి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అక్కనపల్లి నాగేంద్రబాబు. తదితరులు పాల్గొన్నారు.

# 18న జరిగే రాష్ట్ర బంద్ కు సిపిఐ సంపూర్ణ మద్దతు

## బీసీ సంఘాల జేఏసీ.




తొలి సమయం, ఇల్లందుఅక్టోబర్, 15. కార్యచరణలో భాగంగా అక్టోబర్ 18న జరిగే రాష్ట్ర బంద్ కు సిపిఐ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే సారయ్య అన్నారు. బుధవారం రాష్ట్ర, జిల్లా కమిటీ ఆదేశానుసారం బీసీలకు 42% రిజర్వేషన్లు సాధనకై నిరసన కార్యక్రమంలో భాగంగా పాత బస్టాండ్ సెంటర్ నుండి కొత్త బస్టాండ్ వరకు సిపిఐ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించి కొత్త బస్టాండ్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే సారయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని పార్టీల సహకారంతో అసెంబ్లీలో తీర్మానం చేసిన 42 % బీసీ రిజర్వేషన్ బిల్లును గవర్నర్ ఆమోదం నిమిత్తం పంపి ఏడు నెలలైనా గవర్నర్ బీసీ బిల్లుపై సంతకం చేయకుండా తాత్సారం చేయడం ఏంటని విమర్శించారు. ప్రధాని మోడీ బీసీల పక్షపాతి అని నిరూపించుకోవాలనుకుంటే బీసీలకు 42% రిజర్వేషన్ల అంశంపై పార్లమెంటులో చట్టం చేసి తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనేక రంగాల్లో బీసీ కులాలు వెనుకబడ్డాయని వారి న్యాయమైన కోరికను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నెరవేర్చాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సర్వేలో రాష్ట్రంలో అధిక శాతం బీసీలు ఉన్నారని, దాని ప్రకారమే ప్రభుత్వం అసెంబ్లీలో బిసి బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించిందన్నారు. బీసీ రిజర్వేషన్ పై ఈనెల 18న జరిగే తెలంగాణ బందుకు సిపిఐ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ప్రకటించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, బంధం నాగయ్య, సిపిఐ మండల కార్యదర్శి బొప్పిశెట్టి సత్యనారాయణ, బొల్లి కొమరయ్య, ఉడుత ఐలయ్య, వడ్ల శీను, బసి పాక రవి, షేక్ వలి, యాదగిరి, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

